

నిష్పక్షపాత వార్తల నిజదర్శనం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 23-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 180 రూ॥ 6.00





# దొడ్డు బియ్యం తిందాం!

# సన్న బియ్యం అమ్ముకుందాం!

## సంక్షేమాన్ని ముంచుతున్న సంక్షోభం!?








ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


### •తెల్ల రేషన్ కార్డుతో ఆరోగ్య భద్రత ముడిపడి ఉంది?

•మధ్య తరగతి నుంచి ఉన్నత వర్గాలు కూడా రేషన్ కార్డులు కలిగి వున్నారు.

•ఆపదలో ఆదుకుంటుందన్న నమ్మకంతో రేషన్ కార్డులు తీసుకున్న వాళ్ళు 30 శాతం వున్నారు.

### •ఆరోగ్య భద్రత కు ప్రత్యేక కార్డులు ఇస్తే చాలా మంది రేషన్ కార్డులు వదులుకోవచ్చు!

### •ఎటొచ్చి ప్రభుత్వానికే కన్నం?

### •ప్రభుత్వ సంక్షేమం దారి మళ్లుతుందనడానికి ఇదే సాక్ష్యం!

•ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు,
•లబ్ధిదారుల నుంచి దళారులకు,
•దళారుల నుంచి మిల్లులకు!

•దొడ్డు బియ్యం తిందాం! సన్న బియ్యం అమ్ముకుందాం!

•పేదల్లో మారుతున్న ఆలోచన..

•పెరుగుతున్న ధరల వల్ల ఆందోళన!

•అటు తిరిగి ఇటు తిరిగి మళ్ళీ మిల్లులకే చేరుతున్న సన్నబియ్యం!

•అప్పుడైనా దొడ్డు బియ్యం అమ్ముకున్నారు!

•ఇప్పుడు మరింత ధరతో సన్న బియ్యం అమ్ముకుంటున్నారు!

•మిల్లర్లు ప్రభుత్వానికి సన్న బియ్యం పెట్టడం కోసం జరుగుతున్న వ్యాపారం!

•సన్న బియ్యానికి అలవాటు పడితే మానుకోలేం.

•పెరుగుతున్న ధరలను తట్టుకోలేం!

•సన్న బియ్యం అమ్ముకుంటే కిలోకు రూ.40 వస్తున్నాయి?

•దొడ్డు బియ్యం మార్కెట్ లో రూ. 25 కు దొరుకుతున్నాయి.

•రేషన్ బియ్యం అమ్ముకుంటే దొడ్డు బియ్యం, ఉప్పు పప్పు కొనొచ్చు.

•సామాన్యుడి అవసరం మిల్లర్లకు వరం.

•తెలంగాణ లో ఒక కోటి ఆరు లక్షలకు పైగా తెల్ల రేషన్ కార్డులున్నాయి.

•25 శాతం ప్రజలు కూడా రేషన్ బియ్యం తినడం లేదు?




హైదరాబాద్, నేటిధాత్రి:

మనది పేద దేశం. స్వాతంత్ర్యం వచ్చిన ఎనభై సంవత్సరాలు గడుస్తున్నా,ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం. మూడో ప్రపంచ దేశంగానే పయనిస్తోంది. కారణం వనరుల కొరత. వాటిని వినియోగించుకోలేని పాలకులు. సాగు మీద దృష్టిని పెట్టకుండా, పారిశ్రామిక ప్రగతి వైపు పరుగులు తీస్తున్న ఫలితాలు అందని దేశం. మన దేశంలో నూటికి 80 మంది పేదలు, మధ్య తరగతి ప్రజలే. భూమి వున్న సాగుకు నోచుకోలేక పోతున్నది. అందుకే ప్రజలు అర్థాకలితో అల్లాడుతున్నది. అందుకే పాలకులు మన దేశ పేద ప్రజలకు ఆహార భద్రత అందించాలన్న లక్ష్యంతో రేషన్ అందిస్తున్నారు. పేదలకు ఆహార భద్రత కల్పిస్తున్నారు. ఇంత వరకు బాగానే వుంది. కాని ఆ భద్రతలో భాగంగా అందుతున్న బియ్యం ఎంత మంది తింటున్నారు? అనేది కూడా తెలుసుకోవాల్సిన అవసరం వుంది. దొడ్డు బియ్యం అందించిన నాడు వాటిని అమ్ముకొని సన్న బియ్యం కొనుగోలు చేసుకున్నారు. ఇప్పుడు సన్న బియ్యం అందిస్తుంటే వాటిని అమ్ముకొని దొడ్డు బియ్యం కొనుగోలు చేసుకుంటున్నారు. ఇది విచిత్రమైన పరిస్థితి. ఎందుకు అలా జరుగుతున్నది అనేది పాలకుల దాకా చేరదు. దొడ్డు బియ్యం మార్కెట్‌లో ఇరవై రూపాయలు వున్నప్పుడు సన్న బియ్యం ధర రూ.25. దాంతో ప్రభుత్వం ఇచ్చే దొడ్డు బియ్యాన్ని పదిహేను రూపాయలకు అమ్ముకొని పది రూపాయిలు కలుపుకొని సన్న బియ్యం తెచ్చుకొని తిన్నారు. కాని తెలంగాణలో రేవంత్ సర్కారు పేదల ప్రజల సంక్షేమం కోసం ఎవరూ ఊహించని పథకాన్ని అందిస్తున్నారు. సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నారు. అయినా ఇటీవల పేద ప్రజలు ఆ సన్నబియ్యం అమ్ముకుంటున్నారు. సన్న బియ్యం ప్రస్తుతం మార్కెట్‌లో రూ.70, నుంచిరూ.80 వరకు పలుకుతోంది. కొన్ని చోట్ల రూ.90 కూడా అమ్ముతున్నారు. దాంతో ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం కిలో సన్న బియ్యం రూ.40 అమ్ముకుంటున్నారు? కిలో దొడ్డు బియ్యం తెచ్చుకుంటున్నారు. కారణం పెరుగుతున్న ధరలు, అందుకోలేని ఖర్చులు. దొడ్డు బియ్యం ఇచ్చినప్పుడు పదిరూపాయలు కలుపుకొని కొనుక్కున్న పేద , మధ్య తరగతి ప్రజలు దొడ్డుబియ్యం కొనుగోలు చేసుకుంటున్నారు. సన్నబియ్యం అమ్ముకోవడం వల్ల అటు దొడ్డు బియ్యంతోపాటు, ఇతర నిత్యావసర వస్తువులుకొనుగోలు చేసుకుంటున్నారు. ఎందుకుంటే పేద బతుకులు, ఆశాజీవులు, ఉన్నతంగా బతకాలనుకుంటారు. కాని రాను రాను పెరుగుతున్న ఖర్చుల మూలంగా సన్న బియ్యం అమ్ముకుంటున్నారు. సంక్షోభాన్ని గట్కెక్కించేందుకు రేవంత్ సర్కారు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సన్న బియ్యం ఇస్తున్నారు. వాటిని తినలేని ధైన్యంలో పేద ప్రజలు వుంటున్నారు. సరిగ్గా ఇదే సమయంలో తెలంగానలోని మిల్లర్లకు పదేల జీవితాలే వరంగా మారుతున్నాయి. పేద ప్రజలు అమ్ముకుంటున్న సన్న బియ్యమే మిల్లర్లను గట్టెక్కిస్తున్నాయి. సహజంగా మనకు ఆహార చక్రం తెలుసు. కాని మిల్లర్ల వ్యాపార అస్త్రం ఆహార చక్రాన్ని తమలో కలిపేసుకుంటున్నారు. తెలంగాణలోని మిల్లర్లు గత పదేళ్ల కాలంగా ప్రభుత్వం ఇచ్చిన వడ్లను బియ్యంగా మార్చుకొని అక్రమంగా అమ్ముకున్నారు. ప్రభుత్వానికి పెద్దఎత్తున బకాయిలు పడ్డారు. వాటిని వసూలు చేయడానికి గత పాలకులు పెద్దగా ఆసక్తిచూపలేదు. వస్తున్న దిగుబడిని కొనుగోలు చేయడం తప్ప మిల్లర్ల నుంచి వసూలు చేసేంత యంత్రాంగం లేక వసూళ్లు వాయిదాలు వేస్తూ వచ్చారు. అది మిల్లర్లకు వరంగా మారింది. కోట్లు కూడబెట్టుకునేందుకు మార్గమైంది. ఆరుగాలం శ్రమించిన రైతులకు అరకొర ఆదాయం. బియ్యం చేసుకొని అమ్ముకున్న మిల్లర్లుకు ఊహించంత ఆదాయం వచ్చి పడింది. అయితే ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల నుంచి బకాయిల వసూలు మొదలు పెట్టినప్పటి నుంచి విస్తుపోయే నిజాలు బైట పడుతూ వస్తున్నాయి. దాంతో మిల్లర్ల మీద ప్రభుత్వం ఒత్తిడి పెరిగింది. దొడ్డు వడ్లు అమ్ముకున్నంత కాలం మిల్లర్లు అమ్ముకున్నారు. సన్న వడ్లు వచ్చినప్పటి నుంచి మరింత రెచ్చిపోయి బియ్యం అమ్ముకున్నారు. ప్రభుత్వానికి కుచ్చు టోపి పెట్టారు. దాంతో సన్నాలకు దొడ్డు బియ్యం అని నేటిధాత్రి ఒక కథనాన్ని రాసింది. దాంతో మిల్లుల కింద భూకంపాలు వచ్చాయి. ప్రభుత్వం రంగంలోకి దిగి ప్రభుత్వం ఇచ్చిన సన్న వడ్లకు సన్న బియ్యం పెట్టకుండా దొడ్డు బియ్యం పెట్టాలని మిల్లర్లు అతి తెలివిని ప్రదర్శించారు. దాన్ని నేటిధాత్రి తిప్పికొట్టింది. మిల్లర్ల కుట్రను నేటి దాత్రి బైట పెట్టింది. అయితే సరిగ్గా ఇదే సమయంలో ఎల్‌నినో భూతం వచ్చి తన ప్రతాపం చూపడం మొదలైంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకానికి నూకలు చెల్లె పరిస్థితి దాపురించింది. దాంతో సన్న బియ్యం సరఫరా మీద ప్రభుత్వం తర్జన భర్జన పడుతున్న వేళ నేటిదాత్రి అసలు విషయం వెలుగులోకి తెచ్చింది. మిల్లర్ల నుంచి సన్న బియ్యం వసూలు చేస్తే తప్ప పథకం అమలు ఆటంకం లేకుండా సాగుతుందని నేటిధాత్రి చెప్పింది. రంగంలోకి దిగిన ప్రభుత్వం జీవో జారీ చేసింది. బకాయి మిల్లర్లు అంతా సన్న బియ్యమే ప్రభుత్వానికి ఇవ్వాలిన ఆదేశాలు జారీ చేసింది. దాంతో మిల్లర్ల పరిస్థితి కుడితో పడ్డ ఎలుకలా మారింది. దాంతో తెలంగాణలోని పేద ప్రజల వద్ద వున్న రేషన్ బియ్యాన్ని సేకరించే పనిలో మిల్లర్లు పడ్డారు. మధ్య దళారులను పెద్దఎత్తున ఏర్పాటు చేసుకున్నారు. మార్కెట్‌లో సన్న బియ్యాన్ని బ్లాక్ చేసి అమ్ముకొని లాభాలు పొందుదామని మిల్లర్లు ఎత్తుగడ వేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోతో అది కుదరకుండాపోయింది. పైగా మిల్లర్ల వద్ద అక్రమంగా వున్న మేలురకం సన్న బియ్యం అప్పగించడానికి మిల్లర్లకు ఇష్టం లేదు. దాంతో ప్రజల వద్ద వున్న సన్న బియ్యం సేకరించి, తిరిగి ఫ్రభుత్వానికి పెట్టేందుకు రెడీ అయ్యారు. పెద్దఎత్తున తెలంగాణ వ్యాప్తంగా సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. రేవంత్ సర్కారు ప్రజలకు సన్న బియ్యం తినేలా చేయాలని చూస్తే, పెరిగినధరలు భరించలేని పేదల సన్న బియ్యాన్ని అమ్ముకుంటున్నారు. మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. ఇక్కడ ప్రభుత్వం తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే తెలంగాణలో సుమారు ఒకకోటి ఆరు లక్షలకు పైగా రేషన్ కార్డులు వున్నాయి. అందులో కేవలం 50శాతం మంది మాత్రమే పేదలున్నారు. మిగతా 50శాతం మందిలో 10మంది ఆర్థిక పరంగా స్థితి మంతులున్నారు. ఓ మిగతా నలభై శాతం మందిమధ్య తరగతి ప్రజలు వున్నారు. అయితే చాలా మంది స్థితి మంతులకు కూడా తెలంగాణలో రేషన్‌కార్డులున్నాయి. మధ్య తరగతి ప్రజలకు కూడా చాల వరకు రేషన్‌కార్డులున్నాయి. అయినా ఇంకా రేషన్ కార్డులు కావాలని కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్న వాళు న్నారు. పేద వర్గాలలో కూడా చాల మంది సన్న బియ్యం తినడం లేదు. వాటిని అమ్ముకుంటున్నారు. మధ్య తరగతి వాళ్లు ఆ సన్న బియ్యం అమ్ముకుంటూ కొంత మెరుగైన బియ్యం కొనుగోలు చేసుకుంటున్నారు. లేకుంటే రేషన్ దుకాణాదారుడికే అమ్ముకుంటున్నారు. ఇక పది శాతం వున్న ఆర్థిక స్థితి మంతులు కూడా సన్న బియ్యం అమ్ముకుంటున్నారు. అవన్నీ మళ్లీ తిరిగి మిల్లర్ల వద్దకు చేరుకుంటున్నాయి. మిల్లర్లు మళ్లీ ప్రభుత్వానికి ఇస్తున్నాయి. వాటినే మళ్లీ ప్రభుత్వం రేషన్‌కార్డుల ద్వారా ప్రజలకు అందిస్తున్నాయి. అంటే పేదలకు ఇచ్చే ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తోంది. ఆ సన్న బియ్యం పేదల నుంచి కొనుగోలు చేసి మిల్లర్లు ఆదాయం సమకూర్చుకుంటున్నారు. ప్రభుత్వానికి పంగనామాలు పెడుతున్నారు. ఎటొచ్చి సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నట్లే కాని పేదలకు ఏకంగా ఉపయోపడుతున్నట్లు కనిపించడం లేదు. రేషన్ కార్డును ఆహార భద్రతా కార్డుగానే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ఉపయోపడడమే ఇందుకు కారణం. రేషన్ కార్డు అవసరం లేకున్నా, ఉన్నత వర్గాలు కూడా ఆరోగ్య భద్రత కోసం రేషన్‌కార్డును తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం దుర్వినియోగం చేసుకుంటున్నారు. ప్రభ్వుతం కళ్లు తెరిచి ఆరోగ్య భద్రతా కార్డులను ప్రత్యేకంగా అమలు చేస్తే రేషన్‌కార్డుల దుర్వినియోగం తగ్గుతుంది. ప్రభుత్వానికి ఆదాయం మిగులుతుంది. మిల్లర్ల అక్రమ సంపాదనకు అడ్డు కట్ట పడుతుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 23-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 180 రూ॥ 6.00







- ఇప్పటివరకు అవినీతి అధికార్లకు రక్షణగా నిలిచిన ఈ సెక్షన్
- విధానపరమైన నిర్ణయాలకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుందన్న కోర్టు
- అవినీతికి ఈ సెక్షన్ వర్తించదని స్పష్టం
- ఇదే సెక్షన్ మాటున ఇప్పటివరకు రాష్ట్రంలో పెండింగ్‌లో 519 కేసులు
- గతంలో 22 కేసుల మూసివేత
- 'సుప్రీం' తీర్పుతో వీటన్నింటికి మోక్షం కలిగే అవకాశం

# అక్రమ అధికార్ల గుండెల్లో రైళ్లు

## పీసీ యాక్ట్ సెక్షన్ 17ఎ పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




- ప్రభుత్వ అనుమతి లేకుండానే ఏసీబీ విచారించవచ్చు
- తీర్పు నేపథ్యంలో ముఖ్యకార్యదర్శి ఈ కేసులను సమీక్షించే అవకాశం
- రెవెన్యూ, హోం (పోలీసు), మున్సిపల్ శాఖల్లోనే సింహభాగం
- తక్షణం విచారణకు అనుమతించాలని సామాజిక సంస్థల డిమాండ్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాజస్థాన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అవినీతి కేసుపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అవినీతి అధికార్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నది. ఈ తీర్పు ప్రకారం ప్రభుత్వ అను మతి లేకుండానే ఏసీబీ అక్రమార్కులను ప్రాసిక్యూట్ చేసే అధికారం వుండటంతో, లంచం జీవనాడిగా చేసుకున్న అధికార్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సచివాలయంలో పెండింగ్‌లో వున్న 519 కేసులపై తక్షణం నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు, వివిధ కారణాలతో కోర్టు అనుమతితో ఏసీబీ మూసేసిన 22 కేసులు కూడా పున రుద్ధరణకు నోచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంతటి సంచలనాన్ని సఅష్టించిన రాజస్థాన్ కానిస్టేబుల్ కేసు ఏమిటో ఒక్కసారి పరిశీలిద్దాం. రాజస్థాన్‌లోని సిరోహి డీఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న తేజారాం అనే కానిస్టేబుల్, ఎస్పీ తరఫున రూ. 1.5 లక్షల లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలపై రాజస్థాన్ ఏసీబీ 2021లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసింది. ట్రయల్ కోర్టు అతనిపై అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్) కింద చార్జీలు నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ ప్రకారం ఒక ప్రభుత్వ ఉద్యోగిపై విచారణ లేదా దర్యాప్తు జరపడానికి ముందు ఉన్నతాధికారుల/ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి అని, తన కేసులో ఆ నిబంధన పాటించలేదని కానిస్టేబుల్ తేజారాం రాజస్థాన్ హైకోర్టును, ఆపై సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అధికారిక విధుల్లో భాగంగా తీసుకునే నిర్ణయాలు లేదా సిఫార్సులకు మాత్రమే రక్షణ కల్పి స్తుందని స్పష్టం చేసింది. లంచం డిమాండ్ చేయడం, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం, ఖాతాల ఫోర్జరీ, మోసం మరియు నమ్మకద్రోహం వంటి తీవ్రమైన నేరాలు అధికారిక విధుల పరిధిలోకి రావని, వీటికి సెక్షన్ 17ఎ కింద ఎలాంటి ముందస్తు అనుమతి అవసరం లేదని కోర్టు తేల్చిచె ప్పింది. అందువల్ల, ఇటువంటి కేసుల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు చేయడానికి ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరం లేదని తేల్చిచెప్పింది. జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం అక్టోబర్ 16, 2026న ఈ కీలక తీర్పును వెలువరించింది.

### 22 అవినీతి కేసుల్లో లభించని ప్రభుత్వ అనుమతి

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న (ట్రాప్) కేసులు మరియు ఆదాయానికి మించిన ఆస్తుల (డీఏ) కేసులకు సంబంధించి, గడిచిన రెండేళ్లలో కనీసం 22 కేసులలో నిందితులైన అధికారులపై ప్రాసిక్యూషన్‌కు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ప్రభుత్వ సచివాలయం నుండి క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి రాకపోవడంతో, వాటిని కేవలం శాఖాపరమైన విచారణలకే పరిమితం చేయాల్సి వస్తోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్?జీజీ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కారణంగానే 2023 నుండి ఇప్పటివరకు సుమారు 22 ఏసీబీ కేసులు కోర్టు అనుమతితో పూర్తిగా మూసివేయక తప్పలేదు. రాష్ట్రం లో ప్రతి నెలా సగటున 20 నుంచి 25 అవినీతి కేసులు నమోదవుతుండగా, ఏసీబీ డీజీ పంపే దర్యాప్తు నివేదికలు మరియు అనుమతి ఫైళ్లు సచివాలయంలో తీవ్ర ఆలస్యానికి గురవుతున్నాయని ఎఫ్‌జీజీ ఇటీవల (అక్టోబర్ 22, 2026న) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) లేఖ రాసిం ది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద ముందస్తు అనుమతి అవసరం లేదంటూ సు ప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పును ఆధారంగా చేసుకుని, పెండింగ్‌లో ఉన్న మరియు వెనక్కి పంపిన ఇలాంటి కేసులన్నింటినీ తక్షణమే తిరిగి ఏసీబీకి అప్పగించి నిందితులను విచారించాలనివారు డిమాండ్ చేశారు.

తెలంగాణలో ప్రభుత్వ ముందస్తు అనుమతి లభించకపోవడం వల్ల ఇటీవల కోర్టుల్లో అధికారికంగా క్లోజ్ (మూసివేత) అయిన కొన్ని ప్రముఖ కేసుల వివరాలీవిధంగా వున్నాయి. **మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రూ. 50 వేల లంచం కేసు (సురేందర్ కేసు):** గద్వాల్ మున్సిపాలిటీలో పని చేసే సురేందర్ అనే అధికారిని, క్లోరినేషన్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన వర్క్ ఆర్డర్ జారీ చేసేందుకుగాను రూ. 50,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దర్యాప్తు పూర్తి చేసిన ఏసీబీ డైరెక్టర్ జనరల్ 2021-22లోనే నిందితుడిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సిఫార్సు చేస్తూ తుది నివేదిక సమర్పించారు. అయితే, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివఅద్ధి శాఖ (ఎంఏయూడీ) ప్రాసిక్యూషన్‌కు అనుమతి నిరాకరిస్తూ, కేవలం శాఖాపరమైన చర్యలు తీసుకుంటే సరిపోతుందని ఆదేశించింది. ఈ ప్రభుత్వ ఆదేశాల ఆధారంగా ఏసీబీ ప్రత్యేక కోర్టులో కేసు మూసివేత నివేదికను సమర్పించగా, ఆగస్టు 14న హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఈ కేసును పూర్తిగా క్లోజ్ చేసింది.

**హైదరాబాద్ పబ్ యజమాని నుండి లంచం డిమాండ్ చేసిన పోలీసుల కేసు:** హైదరాబాద్‌లోని ఒక పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక ఇన్‌స్పెక్టర్, ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) మరియు ఒక హోంగార్డ్ కలిసి ఒక పబ్ యజమాని నుండి లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలపై 2023లో ఏసీబీ (సిటీ రేంజ్-2) కేసు నమోదు చేసింది. ఈ కేసులో కూడా విచారణ పూర్తయిన తర్వాత నిందితులపై క్రిమినల్ విచారణకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. నిందితులైన అధికారులపై కేవలం తెలంగాణ సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా నియమావళి) రూల్స్ ఉల్లంఘన కింద శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటే చాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఏసీబీ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్ట్‌ను అక్టోబర్ 8న ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆమోదించి కేసునుముగించింది.

**మరో ఇద్దరు పోలీసు అధికారులపై అవినీతి కేసులు:** పోలీస్ శాఖలోనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ఇద్దరు అధికారులపై కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడంతో, ఏసీబీ సమర్పించిన క్లోజర్ రిపోర్ట్‌ను అక్టోబర్ 9న ప్రత్యేక కోర్టు అంగీకరిస్తూ కేసు ను కొట్టివేసింది.

ఏసీబీ అధికారులు కోర్టుల చుట్టూ తిరిగినా, చివరి నిమిషంలో సచివాలయంలోని వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు "ప్రాసిక్యూషన్ అవసరం లేదు, కేవలం డిపార్ట్‌మెంటల్ యాక్షన్ చాలు" అని మెమోలు జారీ చేయడం వల్లే అవినీతి నిందితులు సులభంగా తప్పించుకుంటున్నారని ఫో రం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) ఆందోళన వ్యక్తం చేస్తోంది.

### గత ఐదేళ్లలో 621 కేసులు!

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీఈ) మరియు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) నివేదికల ప్రకారం, గత ఐదేళ్లలో (2020 నుంచి 2025 మధ్య కాలంలో) తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 621 అవినీతి కేసులు నమోదయ్యాయి. గడిచిన కొన్నేళ్లుగా తెలంగాణలో ఏసీబీ దాడుల దూకుడు గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా 2024, 2025 సంవత్సరాలలో కేసుల నమోదు మరియు అధికారుల అరెస్టుల సంఖ్య భారీగా పెరిగినట్లు వార్షిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సంవత్సరాల వారీగా కేసుల వివరాలు పరిశీలిస్తే... 2023 సంవత్సరంలో 99 మంది అవినీతి అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసింది. 2024లో మొత్తం 152 కేసులు నమోదయ్యాయి (2023 తోపోలిస్తే 60% కేసుల పెరుగుదల నమోదైంది). ఇందులో 129 ట్రాప్ కేసులు కాగా, 11 ఆదాయానికి మించిన ఆస్తుల (ణూా) కేసులు ఉ న్నాయి. ఈ ఏడాది 223 మందిని అరెస్ట్ చేశారు. 2025: రికార్డు స్థాయిలో 199 కేసులు నమోదయ్యాయి (2024తో పోలిస్తే 31% పెరుగుదల). వీటిలో 157 ట్రాప్ కేసులు, 15 అక్రమాస్తుల (డీఏ) కేసులు ఉన్నాయి. మొత్తం 273 మంది అధికారులను ఏసీబీ కటకటాల్లోకి నెట్టింది. 2026 జూలై వరకు కేవలం ఏడు నెలల కాలంలోనే ఏసీబీ అధికారులు 137 కేసులు (67 ట్రాప్స్, 16 భారీ అక్రమాస్తుల కేసులు) నమోదు చేసి నిందితులను పట్టుకున్నారు. నమోదవుతున్న కేసులలో అత్యధికంగా లంచం తీసుకుంటూ దొరికిపోయే క్రింది రకాల కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. మొత్తం కేసులలో దాదాపు 70% నుంచి 80% వరకు అధికారులు లంచం డిమాండ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన కేసులే ఉంటా యి. గతంలో (2021లో) కేవలం 2 అక్రమాస్తుల కేసులు మాత్రమే నమోదు కాగా, 2025 మరియు 2026 నాటికి ఉన్నతాధికారుల ఇళ్లపై దాడులు చేసి రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల ను వెలికితీసే కేసుల సంఖ్య (ఏడాదికి 15 పైగా) వేగంగా పెరిగింది. ఏసీబీ నివేదికల ప్రకారం అవినీతి కేసులు నమోదవుతున్న ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ శాఖ, హోంశాఖ / పోలీస్ విభాగం, మున్సిపల్ పరిపాలన శాఖలు అగ్రస్థానాల్లో వుంటున్నాయి. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) సేకరించిన సమాచారం ప్రకారం, ఐదేళ్లలో నమోదైన 621 కేసులలో దాదాపు 519 కేసులకు సంబంధించిన తుది దర్యాప్తు నివేదికలను ఏసీబీ పూర్తి చేసి ప్రభుత్వ అనుమతి కోసం సచివాలయానికి పంపింది. అయితే, అక్కడ ఫైళ్లు సకాలంలో క్లియర్ కాకపోవడం వల్ల కోర్టుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేయడం ఆలస్యమవుతోందని, ఈ లోపే కొందరు అధికారులు రిటైర్ అయిపోతున్నారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2026లో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ 'పెద్ద తలకాయల'పై దఅష్టి సారించి, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రికార్డు స్థాయిలో దాడులు నిర్వహించింది. కేవలం ఏడాదిలోని మొదటిఆరు నెలల్లోనే సుమారు రూ. 400 కోట్ల నుంచి రూ. 500 కోట్ల మార్కెట్ విలువ గల అక్రమాస్తులను వెలికితీసింది.

**శంకర్‌రెడ్డి భీమ్‌రెడ్డి, సస్పెండ్ అయిన డీఎస్పీ:** హైదరాబాద్, జహీరాబాద్ లలోని 16 ప్రాంతాల్లో ఏసీబీ ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఇతని లగ్జరీ విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వ్యవసాయ భూముల యొక్క మార్కెట్ విలువ రూ. 150 కోట్లకు పైగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. తనిఖీల్లో సుమారు రూ. 1.35 కోట్ల నగదు, 2 కిలోల బంగారం, 20 కిలోల వెండి, మరియు 23 విదేశీ మద్యం సీసాలను ఏసీబీ స్వాధీనం చేసుకుంది.

**మోహన్ నాయక్ జరుప్లా, ఈఎన్‌సీ:** రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ఇంజనీర్-ఇన్-చీఫ్‌గా పనిచేస్తున్న మోహన్ నాయక్ నివాసాలపై జరిపిన దాడుల్లో భారీ ఎత్తున డాక్యు మెంట్లు లభ్యమయ్యాయి. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం (రిజిస్ట్రేషన్ వ్యాల్యూ) ఇతని అక్ర మాస్తుల విలువ రూ. 17.94 కోట్లు కాగా, మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని అధికారులు తేల్చారు.

**సుంకరి నరహరి రావు, డిప్యూటీ డైరెక్టర్:** సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న ఇతని ఆస్తులపై ఏసీబీ దాడులు జరిపింది. దాడుల్లో రూ. 13.05 కోట్ల ప్రభుత్వ విలువ (మార్కెట్ విలువ రూ. 50 కోట్లకు పైగా) గల ఆస్తులు బయటపడ్డాయి. ఇందులో రూ. 1.54 కోట్ల నగదు, రూ. 5.04 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మరియు 1.3 కిలోల బంగారం ల భించాయి.

**నాయిని భుజంగరావు, సస్పెండ్ అయిన అడిషనల్ ఎస్పీ:** తెలంగాణలో సంచలనం సఅష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉండి సస్పెండ్ అయిన భుజంగరావు ఇళ్లపై ఏసీబీ 15 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. అధికారిక విధులను దుర్వినియోగం చేస్తూ సంపాదించిన రూ. 5.92 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించిన ఏసీబీ, జూన్ 2026లో ఇతనిని అరెస్ట్ చేసింది.

**బి. రవీందర్, చీఫ్ ఇంజనీర్ (హెచ్ఎండీఏ):** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో కీలక స్థానంలో ఉంటూ రూ. 9.24 కోట్ల అక్రమాస్తులతో జూలైలో పట్టుబడ్డారు. వి. నరసింహారావు, జిల్లా మేనేజర్ (పౌరసరఫరాలు): మహబూబాబాద్‌లో పనిచేస్తున్న ఇతని నివాసాల్లో అక్టోబర్ 2026లో జరిపిన దాడుల్లో ప్లాట్లు, ఇళ్లు మరియు వ్యవసాయ భూములతో కలిపి రూ. 9.41 కోట్ల ఆస్తులను ఏసీబీ గుర్తించింది. తుమ్మకొమ్మ సుచరిత, సస్పెండ్ అయిన తహసీల్దార్: లంచం కేసులో దొరికిన కొద్దిరోజులకే ఈమెపై డీఏ కేసు నమోదైంది. ఈమె వద్ద ఉన్న డైమండ్స్, బంగారం, ఫ్లాట్లతో కలిపి రూ. 5.05 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారు. అవినీతి నిరోధక శాఖ డీజీ చారు సిన్హా నేతఅత్వంలో, 1983 తర్వాత 2026 ద్వితీయ త్రైమాసి కంలో (ఏప్రిల్-జూన్) అత్యధికంగా 10 అతిపెద్ద డీఏ కేసులను నమోదు చేయడం ద్వారా ఏసీబీ రికార్డు సృష్టించింది.


మిగతా 8వ పేజీలో







# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 23-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 180 రూ॥ 6.00





# తెలంగాణ రాబిన్‌హుడ్ సాయన్నకు సర్కారు గౌరవం!

## తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న స్ఫూర్తిని భావితరాలకు అందించాలి



- ట్యాంక్‌బండ్‌పై సాయన్న విగ్రహ ఏర్పాటుకు సీఎం సానుకూలత
- ముదిరాజుల రిజర్వేషన్ల వర్గీకరణపైనా రేవంత్ దృష్టికి విజ్ఞప్తి
- అధికారిక జయంతి నిర్వహణపై సీఎంకు నీలం మధు కృతజ్ఞతలు

పటాన్‌చెరు, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రను, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలకు సీఎం హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు.
పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రజా పోరాట యోధుల చరిత్రకు గుర్తింపు కల్పించడం ద్వారా వారి సేవలు, త్యాగాలు భావితరాలకు తెలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
సామాజిక అన్యాయాలను ఎదిరించి పేదల పక్షాన నిలిచిన పండుగ సాయన్నను ప్రజలు తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తించారని నీలం మధు పేర్కొన్నారు. ఆయన జీవితం సామాజిక న్యాయం, సమానత్వం, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సాయన్న చరిత్రను జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా యువతకు పరిచయం చేయాలని కోరారు.
ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ వర్గంలోకి మార్చే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలని సంఘం వర్గాలు కోరాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు అమ్మవారి విగ్రహాన్ని బహూకరించారు.

# కరువు కాంగ్రెస్ పాపమే!

## 12 లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు.. హరీశ్‌రావు ధ్వజం



- 12 లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు.. రైతుల కన్నీళ్లు
- అధికారులపై వేటు కాదు.. సీఎం, విద్యుత్ మంత్రిని సస్పెండ్ చేయాలి: హరీశ్‌రావు
- కన్నెపల్లి, దేవాదుల, కల్వకుర్తి మోటార్లు 24 గంటలు నడపాలి
- కరువు మండలాలు ప్రకటించి.. ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి
- రైతు కూలీలకు రూ.12 వేల సాయం విడుదల చేయాలి

గజ్వేల్, నేటిధాత్రి:
రాష్ట్రంలో వానాకాలంలోనే 12 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, రైతులు కన్నీరుమున్నీరవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఏర్పడిన పరిస్థితి అని ఆరోపించారు. ఎల్‌నినో హెచ్చరికలు ముందుగానే వచ్చినా విద్యుత్ కొనుగోళ్లు, బొగ్గు నిల్వలపై దృష్టి పెట్టలేదని మండిపడ్డారు.
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో సాగునీరు, విద్యుత్ అందక ఎండిపోయిన వరి పొలాలను హరీశ్‌రావు పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటలు ఎండిపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. అధికారులను బాధ్యులను చేసే ముందు ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.
కాళేశ్వరం కన్నెపల్లి పంపులతోపాటు దేవాదుల,



కల్వకుర్తి మోటార్లను 24 గంటలూ నడిపించి పంటలను కాపాడాలని కోరారు. మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేసి, మిగిలిన పంటలకైనా సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.
రాష్ట్రంలో వెంటనే కరువు మండలాలు ప్రకటించి, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై మోపిన రూ.5,420 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని, పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం

- రెండు నియోజకవర్గాలకు ప్రత్యేక ఇన్‌చార్జీల నియామకం
- ఆరు జిల్లాల్లో ఎన్నికల సమన్వయ బాధ్యతలు.. ప్రకటించిన కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతోంది. ఎన్నికల కార్యాచరణను పర్యవేక్షించేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ఇన్‌చార్జీలను నియమించింది. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జీల పేర్లను ప్రకటించారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలో ఆరు జిల్లాలకు సంబంధించి బాధ్యతలను నాయకులకు అప్పగించారు. ఆయా జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. ఎన్నికల సన్నద్ధత, పార్టీ



శ్రేణుల సమన్వయంపై సమావేశంలో చర్చించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శలు



- విద్యుత్ రంగ ఇంజినీర్లపై కక్ష ఎందుకు?
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ప్రశ్నలు

హైదరాబాద్, నేటిధాత్రి:
మేడిగడ్డ బ్యారేజీ ఘటనపై ఫిర్యాదు చేసి మూడేళ్లు గడిచినా కేసులో ఎలాంటి పురోగతి లేదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. మేడిగడ్డ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేసేందుకే తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సీఈ సురేశ్ వాస్తవాలు చెప్పినందుకే ఆయనను సస్పెండ్ చేశారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ప్లాంట్ పనితీరు, బొగ్గు వినియోగం వంటి సాంకేతిక అంశాలపై అవగాహన లేని అధికారులతో కమిటీ వేయడంపై ప్రశ్నలు లేవనెత్తారు. విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహించిన ఇంజినీర్లపై ప్రభుత్వం ఎందుకు కక్ష సాధిస్తోందని నిలదీశారు. మేడిగడ్డ వద్ద బాంబు పేలిన శబ్దం వచ్చిందని అప్పటి ఇంజినీర్ ఇన్‌చీఫ్ మురళీధర్‌రావు గతంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. బ్యారేజీ పిల్లర్ల దెబ్బతినడంపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ఘటన వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ నేతలు గతంలో చేసిన ఆరోపణలపైనా విచారణ జరగాలని పేర్కొన్నారు.



# 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం

- ఐక్యతతోనే దేశాభివృద్ధి.. మాతృభాషను కాపాడుకోవాలి
- అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన వెంకయ్య నాయుడు

హైదరాబాద్, నేటిధాత్రి:
2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆకలి, అవినీతి, అఘాయిత్యాలకు తావులేని సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. దేశ ప్రజలకు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం దేశాభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. మనుషుల మధ్య ప్రేమ, ఆత్మీయ అనుబంధాలను పెంపొందించే గొప్ప వేదిక అలాయ్ బలాయ్ అని అన్నారు. భిన్నత్వాన్ని గౌరవిస్తూ సమైక్యంగా ముందుకు సాగాలని సూచించారు.
దేశాభివృద్ధితోపాటు సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా మాతృభాష తెలుగును భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ, ప్రేమ, మానవత్వంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# చెరువు భూమిలో కట్టడాలు.. అధికారుల మౌనం!




అనంతగిరి, నేటిధాత్రి:
సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం శివారులోని కోదాడ పెద్ద చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతోందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. చెరువుకు చెందిన సుమారు ఎకరం భూమిలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు, కాంక్రీట్ ప్రహరీ పనులు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
వ్యవహారంపై అధికారులు నోటీసులు జారీ చేసినా, తదుపరి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారా?
- వారం గడిచినా ఆక్రమణలపై చర్యలేవీ?
- కోదాడ పెద్ద చెరువు పరిరక్షణపై స్థానికుల ఆగ్రహం

### నోటీసులిచ్చి ఏడు రోజుల గడువు

అక్టోబర్ 12న సంబంధిత అధికారులు నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. చెరువు శిఖం భూమిలో నిర్మాణ పనులు నిలిపివేయాలని, ఇప్పటికే చేపట్టిన నిర్మాణాలు, సామగ్రిని నిర్దేశిత గడువులో తొలగించి భూమిని యథాస్థితికి తీసుకురావాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. భూమికి సంబంధించిన చట్టబద్ధమైన అనుమతులు ఉంటే సమర్పించాలని, లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం.

### గడువు ముగిసినా చర్యలేవీ?

నోటీసుల్లో పేర్కొన్న గడువు ముగిసినా ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల జాప్యానికి కారణాలేమిటో ఉన్నతాధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.

### చెరువును కాపాడాలని డిమాండ్

చెరువుల భూములను పరిరక్షించాల్సిన అధికారులు ఆక్రమణల ఆరోపణలపై తక్షణమే స్పందించాలని పర్యావరణ ప్రేమికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో



పరిశీలన జరిపి, భూమి హద్దులను నిర్ధారించి, ఆక్రమణలు జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రూ.39 లక్షల లంచం. ఇద్దరు అధికారులు అరెస్ట్!




- బిల్లుల చెల్లింపులకు 10 నుంచి 25 శాతం కమీషన్ డిమాండ్?
- పీఎంకేఎస్‌వై 2.0 భాగీరథీపేట ప్రాజెక్టులో ఏసీబీ చర్యలు
- బ్యాంకు లావాదేవీలు, వాట్సాప్ చాట్ల ఆధారంగా కేసు నమోదు

హైదరాబాద్, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ.39.17 లక్షల లంచం వ్యవహారంలో ఇద్దరు ప్రభుత్వ అధికారులను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అరెస్ట్ చేసింది. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై 2.0) భాగీరథీపేట ప్రాజెక్టుకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు, తదుపరి పనుల కేటాయింపులో లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు.
అరెస్టయిన వారిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్‌రెడ్డి (ఏఓ-1), టెక్నికల్ ఆఫీసర్ రాజు (ఏఓ-2) ఉన్నారు. కాంట్రాక్టర్ పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేయడంతోపాటు తదుపరి పనులు కేటాయించేందుకు బిల్లు మొత్తంలో 10 నుంచి 25 శాతం వరకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ విచారణలో ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. లంచం ఇవ్వకపోతే బిల్లులు నిలిపివేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలు, యూపీఐ ఐడీల ద్వారా కాంట్రాక్టర్ విడతలవారీగా రూ.39,17,000 బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఏడో బిల్లుకు సంబంధించిన కొలతల నమోదు, పెండింగ్ బిల్లుల ప్రక్రియ కోసం ఏఓ-1 అదనంగా మరో 25 శాతం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై బాధితుడు బ్యాంకు స్టేట్‌మెంట్లు, వాట్సాప్ చాట్ల ఆధారాలతో ఏసీబీని ఆశ్రయించారు.
ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్ట్ చేశారు. వారిని వరంగల్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి న్యాయపరమైన రిమాండ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.
లంచం అడిగితే ఫిర్యాదు చేయండి: ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# Supreme Court Delivers Landmark Verdict on Section 17A of the Prevention of Corruption (PC) Act




**NetiDhathri, Hyderabad :** A historic judgment by the Supreme Court, delivered in the context of a corruption case involving a police constable from Rajasthan, has left corrupt officials sleepless. Since the ruling empowers the Anti-Corruption Bureau (ACB) to prosecute wrongdoers without needing prior government sanction, those who have made bribery a way of life are now filled with dread.

In particular, a decision must now be taken regarding 519 cases currently pending in the Telangana Secretariat. Furthermore, there is a possibility that 22 cases—previously closed by the ACB with court permission—could now be reopened. Let us examine the Rajasthan constable case that created such a stir. In 2021, the Rajasthan Anti-Corruption Bureau (ACB) registered a case against and arrested a constable named Tejaram—who was working at the Sirohi DSP office—on allegations that he had demanded a bribe of Rs. 1.5 lakh on behalf of the Superintendent of Police (SP). The trial court framed charges against him under the Prevention of Corruption (PC) Act. Constable Tejaram approached the Rajasthan High Court, and subsequently the Supreme Court, arguing that under Section 17A of the Prevention of Corruption Act, prior approval from higher authorities or the government is mandatory before initiating an inquiry or investigation against a public servant—a requirement he claimed was not followed in his case. The court clarified that the protection under Section 17A applies only to decisions or recommendations made as part of the discharge of official duties. It ruled that serious offenses—such as demanding bribes, misappropriating public funds, forging accounts, committing fraud, or breach of trust—do not fall within the scope of official duties, and therefore, no prior approval under Section 17A is required for such matters. Consequently, the court concluded that in such cases, the Anti-Corruption Bureau (ACB) does not require prior government approval to conduct an investigation. (Justices S.V.N. Bhatti and N.V. Anjaria) A Supreme Court bench, which included Anjaria, delivered this landmark verdict on October 16, 2026.

### Government Denies Permission for Prosecution in 22 Corruption Cases

In Telangana, the government has denied permission to prosecute officials accused in at least 22 corruption cases—involving both 'trap' cases (where officials were caught red-handed accepting bribes) and cases of 'disproportionate assets' (DA)—over the past two years. The Forum for Good Governance (FGG) has expressed concern that, due to the failure of the State Secretariat to grant approval for criminal prosecution, these matters have been relegated solely to departmental inquiries. Consequently, since 2023, approximately 22 Anti-Corruption Bureau (ACB) cases have had to be closed entirely with the court's permission. Noting that an average of 20 to 25 corruption cases are registered in the state every month, the FGG wrote to the Chief Secretary (CS) on October 22, 2026, highlighting that investigation reports and files seeking prosecution sanction—submitted by the ACB Director General—are facing significant delays at the Secretariat. Citing a recent Supreme Court ruling which clarifies that prior approval is not required under Section 17A of the Prevention of Corruption Act, the FGG has demanded that all such pending or returned cases be immediately handed back to the ACB so that the accused can be prosecuted.

The following are the details of some prominent cases in Telangana that were recently officially closed in the courts due to the lack of prior government authorization.

**Case of a Rs. 50,000 Bribe in the Municipal Administration Department (The Surender Case):** An official named Surender, working in the Gadwal Municipality, was caught red-handed by Anti-Corruption Bureau (ACB) officials while accepting a bribe of Rs. 50,000 to issue a work order for the installation of a chlorination plant. Following an investigation, the Director General of the ACB submitted a final report in 2021-22, recommending criminal prosecution against the accused. However, the Municipal Administration and Urban Development (MA&UD) Department denied permission for prosecution, directing instead that only departmental action be taken. Based on these government instructions, the ACB submitted a closure report to the special ACB court, which subsequently closed the case entirely on August 14 in Hyderabad.

**Case Involving Police Demanding a Bribe from a Hyderabad Pub Owner:** In 2023, the ACB (City Range-2) registered a case following allegations that an inspector, a sub-inspector (SI), and a home guard—all attached to a police station in Hyderabad—had demanded a bribe from the owner of a pub. In this instance as well, the government denied permission for criminal prosecution against the accused following the completion of the investigation. The government has clarified that it is sufficient to initiate departmental disciplinary proceedings against the accused officials for the violation of the Telangana Civil Services (Conduct) Rules. In accordance with the government's decision, the special ACB court accepted the closure report filed by the ACB on October 8 and closed the case.

**Corruption cases against two more police officers:** The state government refused to grant sanction for criminal prosecution against two additional police officers facing corruption allegations. Consequently, on October 9, a special court accepted the closure report submitted by the Anti-Corruption Bureau (ACB) and dismissed the case.

The Forum for Good Governance (FGG) has expressed concern that those accused of corruption are easily evading accountability. Even after ACB officials pursue these matters through the courts, principal secretaries from various departments within the Secretariat issue last-minute memos stating that "prosecution is unnecessary; departmental action is sufficient"—a practice that allows the accused to escape legal consequences.

### 621 Cases in the Last Five Years!

According to reports from the Telangana Anti-Corruption Bureau (ACB) and the Forum for Good Governance (FGG), a total of 621 corruption cases have been registered across Telangana over the past five years (between 2020 and 2025). In recent years, the ACB has significantly intensified its operations in Telangana. Annual statistics clearly indicate a sharp rise in the number of cases registered and officials arrested, particularly in 2024 and 2025. A year-by-year breakdown reveals the following: In 2023, the ACB arrested 99 corrupt officials. In 2024, 152 cases were registered—a 60% increase compared to 2023—comprising 129 'trap' cases and 11 cases involving assets disproportionate to known sources of income (DA cases); a total of 223 individuals were arrested that year. In 2025, a record 199 cases were registered—a 31% increase over 2024—including 157 'trap' cases and 15 cases involving disproportionate assets (DA cases). The Anti-Corruption Bureau (ACB) has put a total of 273 officials behind bars. In a span of just seven months—leading up to July 2026—ACB officials registered 137 cases (including 67 traps and 16 cases involving disproportionate assets) and apprehended the accused. The vast majority of these cases involve officials caught red-handed while accepting bribes; in fact, 70% to 80% of all registered cases fall into this category. While only two cases involving disproportionate assets were recorded in 2021, the number of such cases—



where raids on the residences of high-ranking officials uncovered assets worth hundreds of crores—has risen sharply, exceeding 15 per year by 2025–2026.

According to ACB reports, the government departments with the highest number of corruption cases include the Revenue Department, the Home Department (Police), and the Municipal Administration Department. Data collected by the Forum for Good Governance (FGG) indicates that out of 621 cases registered over a five-year period, the ACB has completed final investigation reports for 519 of them and submitted them to the Secretariat, awaiting government approval. However, reports suggest that delays in clearing these files at the Secretariat have hindered the timely filing of charge sheets in court—a situation further complicated by the fact that some officials reach retirement age while these files remain pending.

In 2026, the Telangana Anti-Corruption Bureau (ACB) focused its efforts on "high-profile" individuals, conducting a record number of raids in cases involving assets disproportionate to known sources of income. Within the first six months of the year alone, the ACB unearthed illicit assets with a market value estimated between $^1$ 400 crore and $^1$ 500 crore.

**Shankar Reddy Bheemreddy (a suspended DSP):** The ACB conducted simultaneous raids across 16 locations in Hyderabad and Zaheerabad. Preliminary estimates suggest that the market value of his luxury villas, commercial complexes, and agricultural lands exceeds $^1$ 150 crore. During the searches, the ACB seized approximately $^1$ 1.35 crore in cash, 2 kg of gold, 20 kg of silver, and 23 bottles of foreign liquor.

**Mohan Naik Jarupla (Engineer-in-Chief, R&B):** Raids conducted on the residences of Mohan Naik, who serves as the Engineer-in-Chief for the Roads and Buildings (R&B) Department, led to the recovery of a large volume of documents. While the value of his illicit assets, based on official government registration records, stands at $^1$ 17.94 crore, officials have concluded that their actual market value runs into hundreds of crores.

**Sunkari Narahari Rao, Deputy Director:** The Anti-Corruption Bureau (ACB) conducted raids on the properties of this official, who serves as a Deputy Director in the Survey and Land Records Department. The raids uncovered assets with a government assessed value of $^1$ 13.05 crore (with a market value exceeding $^1$ 50 crore). This included $^1$ 1.54 crore in cash, fixed deposits worth $^1$ 5.04 crore, and 1.3 kilograms of gold.

**Naini Bhujanga Rao, Suspended Additional SP:** The ACB carried out searches across 15 locations linked to Bhujanga Rao—a suspended officer and an accused in the high-profile phone-tapping case in Telangana.

Having identified illicit assets worth $^1$ 5.92 crore—amassed through the abuse of his official position—the ACB arrested him in June 2026.

**B. Ravinder, Chief Engineer (HMDA):** Holding a key position at the Hyderabad Metropolitan Development Authority (HMDA), he was caught in July with illicit assets valued at $^1$ 9.24 crore.

**V. Narasimha Rao, District Manager (Civil Supplies):** During raids conducted in October 2026 at his residences in Mahabubabad, the ACB identified assets—comprising plots, houses, and agricultural land—worth $^1$ 9.41 crore.

Thummakomma Sucharitha, a suspended Tahsildar, faced a Disproportionate Assets (DA) case shortly after being caught in a bribery incident. Assets worth Rs 5.05 crore—including diamonds, gold, and flats—were seized from her.

Under the leadership of Anti-Corruption Bureau (ACB) DG Charu Sinha, the bureau set a record by registering 10 major DA cases in the second quarter (April–June) of 2026—the highest number recorded since 1983.

### Loopholes in the Law are to Blame

Even when the Anti-Corruption Bureau (ACB) manages to catch officials red-handed while accepting bribes, the subsequent criminal prosecution in court is often either denied or severely delayed. This is primarily due to loopholes within the administrative machinery (the Secretariat) and the misuse of legal protective provisions. According to the 'Forum for Good Governance' and various analysts, several key factors allow corrupt officials to easily evade accountability. When the ACB catches an official accepting a bribe—a 'trap case'—government sanction is mandatory to file a charge sheet in court. However, when these files reach the Secretariat, senior officials often issue memos or Government Orders (GOs) denying permission for criminal prosecution, stating instead that "criminal prosecution is unnecessary; departmental action will suffice." Consequently, even serious corruption cases are reduced to minor internal inquiries. Furthermore, Section 17A of the Prevention of Corruption Act requires prior approval before initiating an investigation into government employees. While this provision was originally intended to protect honest officials from being targeted by false or malicious cases, it is now being exploited to shield the corrupt. However, corrupt officials often exploit this section to stall investigations, approaching the courts or the government to halt proceedings for every act of misconduct they have committed. (Notably, the Supreme Court clarified in a ruling on October 16 that Section 17A does not apply to cases involving demands for bribes, meaning prior sanction is not required in such instances.) The Anti-Corruption Bureau (ACB) concludes its investigation and submits a report to the Vigilance Department, which then forwards it to the government for approval. During this protracted process, the accused officials exert pressure—or offer inducements—to section officers or higher-ranking officials within the Secretariat, effectively blocking the movement of the files. Files are kept pending for months under the pretext of seeking "legal opinion." According to regulations, permission for prosecution should be granted within six months of an ACB case being registered. Yet, in Telangana, many files have remained languishing in the Secretariat for five to ten years. In the meantime, the corrupt official may retire, or the perceived gravity of the case may diminish. Social organizations have expressed concern that this has led to a lack of fear among officials regarding ACB raids. Due to these loopholes, at least 22 significant corruption cases have been officially closed in recent years because the necessary sanction for prosecution was never granted.

- This section had previously served as a shield for corrupt officials.
- The Court clarified that this section applies only to policy-related decisions.
- It explicitly stated that the section does not apply to acts of corruption.
- 519 cases in the state were left pending, shielded by this very section.
- 22 previously closed cases may now be revisited.
- The Supreme Court's ruling paves the way for resolving these pending matters.
- The Anti-Corruption Bureau (ACB) can now conduct investigations without requiring prior government approval.
- Following this verdict, the Chief Secretary is expected to review these cases.
- Corrupt officials are now gripped by anxiety.
- A large majority of these cases involve the Revenue, Home (Police), and Municipal departments.
- Social organizations are demanding immediate authorization for these investigations to proceed.

### Significant Changes to Investigations Following Supreme Court Ruling

A recent landmark judgment by the Supreme Court in a case involving a Rajasthan police constable has brought major relief to the Anti-Corruption Bureau (ACB) in Telangana. This ruling is set to bring about crucial changes in how the Telangana ACB conducts investigations and handles cases moving forward. Previously, officials caught red-handed while accepting bribes would often invoke Section 17A of the Prevention of Corruption Act, stalling investigations by claiming that "prior government approval" had not been obtained. The Supreme Court's latest verdict clarifies that demanding a bribe or engaging in corrupt practices does not fall under the scope of "official duties." Consequently, ACB officials can now proceed to arrest the accused immediately—without waiting for government authorization—and expedite the investigative process. In the past, following ACB raids, the bureau often had to wait for months or even years, to secure the necessary clearances from various government departments to file charge sheets. During this interval, the accused would frequently leverage influence to weaken the cases. Henceforth, such bureaucratic delays will no longer be an issue in cases involving bribery or the accumulation of disproportionate assets. Notably, in the last two years alone, approximately 22 ACB cases in Telangana were closed by the courts due to the failure to obtain government approval. In line with the demands of the 'Forum for Good Governance' and following a Supreme Court judgment, the Anti-Corruption Bureau (ACB) may reopen or revive old cases that were previously closed or returned due to technical reasons. Typically, delays in court proceedings for ACB cases often lead to witnesses withdrawing or the accused retiring, which results in a low conviction rate. However, with this recent judgment, charge sheets are expected to be filed more promptly, and court trials are likely to conclude faster. Consequently, the probability of corrupt officials being convicted will increase significantly.

### Pending Corruption Files

In Telangana, a total of 519 files—pertaining to Section 17A of the Prevention of Corruption Act and requests for criminal prosecution sanction—are currently pending across various government departments and the Secretariat. These figures were revealed through official data obtained by the 'Forum for Good Governance' under the Right to Information (RTI) Act. Out of 621 corruption cases registered by the Anti-Corruption Bureau (ACB) over the last five years, the ACB has promptly completed final investigation reports for 519 of them. These 519 files were subsequently sent to the Secretariat to obtain the 'prosecution sanction' required to file charge sheets against the accused in court. However, because these files have remained pending for months with the Principal Secretaries of various government departments, the ACB has been unable to file the charge sheets. Notably, the majority of these 519 ACB files pertain to the Revenue and Land Records Department. According to reports from the ACB and the Forum for Good Governance, this department accounts for the highest number of pending files—cases involving Tahsildars, Deputy Tahsildars, and Village Revenue Officers who were caught accepting bribes in connection with matters such as 'Dharani' portal issues, land mutations, *virasat* (succession/inheritance transfers), and the issuance of land clearance certificates. Prosecution files concerning police inspectors, sub-inspectors, and assistant sub-inspectors (ASIs)—who were caught by the Anti-Corruption Bureau (ACB) while demanding bribes for granting station bail, registering or altering FIRs, removing names of suspects, or manipulating charge sheets—remain pending with the Principal Secretary of the Home Department. Similarly, a large number of files involving municipal commissioners, town planning officials, and engineers—caught accepting bribes for issuing building permits, overlooking illegal constructions, or clearing bills for municipal contractors—are also stalled within this department. Furthermore, files pertaining to the departments of Panchayat Raj and Rural Development, Energy, and the Welfare of Tribal/Backward Classes are awaiting clearance across various sections of the Secretariat. Due to these delays, at least 22 clear-cut "trap" cases over the last two years have been closed in court following the denial of prosecution sanction. However, in light of a recent Supreme Court ruling (dated October 16, 2026) clarifying that prior sanction (under Section 17A) is not required in bribery cases, social organizations are demanding that the government immediately review the 519 pending files at the Secretariat and hand them back to the ACB.

### Time Limits for File Clearance

Under the Prevention of Corruption (PC) Act, strict time limits have been prescribed to prevent inordinate delays in the process of granting permission for criminal investigation or prosecution of government employees. According to Section 19 of the PC Act and the latest guidelines issued by the Central and State governments, the relevant government department or the competent authority must announce its decision within exactly 3 months (90 days) from the date a file is submitted—following the completion of an Anti-Corruption Bureau (ACB) investigation—seeking sanction to prosecute an accused official. In cases involving legal complexities that necessitate further legal consultation, this period may be extended by an additional month (30 days). In other words, a final decision on the file must be reached within a maximum of 4 months. Furthermore, based on Supreme Court rulings in the Vineet Narain and Subramanian Swamy cases, if the government fails to reach a decision within the stipulated timeframe, it is deemed that "sanction has been granted," allowing the ACB to proceed directly to file a charge sheet in court. Although these provisions appear robust on paper, the reality in the Telangana Secretariat is that many files remain pending—not just for 3 or 4 months, but for as long as 3 to 5 years. The stipulated time limits are not being effectively implemented because files are frequently shuttled back and forth under the pretexts of being "under examination" or requiring "additional information," leading to unnecessary delays.

### Recommendations by the Forum for Good Governance

To address these delays—specifically those involving corruption-related files within the Secretariat—the Forum for Good Governance (FGG) has submitted key proposals to the Chief Secretary (CS) of the Telangana Government, urging the implementation of a recent Supreme Court judgment. Twenty-two significant corruption cases, which were closed over the last two years due to a lack of government sanction, must be immediately reopened. In light of the Supreme Court's ruling that prior sanction is not required for bribery cases, the accused in these matters should face renewed investigation and prosecution. The government must immediately revoke all controversial memos and Government Orders (GOs) issued by Principal Secretaries of various departments in the Secretariat, which argued that "criminal prosecution is unnecessary" and that "departmental disciplinary action alone suffices." Every official caught accepting a bribe must be treated as a criminal accused and sent for trial in a court of law. Furthermore, the Chief Secretary should personally review the 519 files—pertaining to investigations by the Anti-Corruption Bureau (ACB)—that have remained pending for years across various sections of the Secretariat. For all files that have exceeded the three-month statutory time limit, a 'deemed sanction' (implying that permission has been granted) should be declared, and directives should be issued to file charge sheets in ACB (Anti-Corruption Bureau) courts. A dedicated online dashboard should be established to monitor every corruption-related file submitted by the ACB—tracking which official at the Secretariat holds the file and for how long it has remained pending. This would facilitate the easy determination of accountability for officials who cause delays. Furthermore, the FGG (Forum for Good Governance) has proposed that the Telangana government, after having its legal cell study the Supreme Court's judgment in the Rajasthan Constable case, should immediately issue an official circular to all departments clarifying that "prior government sanction under Section 17A is not required for cases involving bribery and disproportionate assets."

### Response from the Chief Secretary

A recent Supreme Court judgment has clarified that prior government approval under Section 17A is not mandatory in cases where officials are caught red-handed (trapped) by the Anti-Corruption Bureau (ACB). In light of this, the Chief Secretary (CS) is set to hold a preliminary review—involving senior officials from the Law Department—regarding 519 pending files at the Secretariat, as well as cases that were recently closed due to the lack of prosecution sanction. According to sources within the Secretariat, the Chief Secretary intends to issue guidelines ensuring that, for officials caught accepting bribes, the ACB can proceed directly to file charge sheets in court and advance the prosecution, without waiting for prior government authorization. The government is now focusing on reviewing files—pertaining to various departments such as Revenue, Police, and Municipal Administration—that had been stalled solely due to the technical requirement of "government approval," with the intent of returning these cases to the ACB. Given these significant, landmark developments, the Telangana government is expected to soon issue official orders or a circular to all departments.

# చందుర్తిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**19 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న 2006--07 బ్యాచ్ విద్యార్థులు.**

**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006--07 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చాలాకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్నేహాలను గుర్తు చేసుకుంటూ, పాఠశాల రోజుల్లోని మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, అప్పటి అనుభవాలను పంచుకోవడంతో కార్యక్రమం సందడిగా, ఆహ్లాదకరంగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ జీవితాలకు విద్యాబుద్ధులు నేర్పి, భవిష్యత్తుకు బాటలు వేసిన పాఠశాలను, ఉపాధ్యాయులను కృతజ్ఞతతో స్మరించుకున్నారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకుంటూ, పాత స్నేహాలను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. 2006--07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఈ సమ్మేళనం ఉత్సాహభరితంగా ముగిసింది.

# తరతరాలుగా జీవనాధారంగా ఉన్న భూములను కోల్పోయిన గ్రామస్తులు

**అభివృద్ధి లభించడం లేదని వాపోతున్నారు...**

**భూములను సేకరించి బొగ్గు తవ్వకాలు చేపడుతున్నప్పటికీ ఓసి త్రీ రికార్డులో బస్వ రాజు పల్లి పేరు ఉండటంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి..**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల నగరంపల్లి గ్రామం బొగ్గు గని కోసం భూములిచ్చిన రైతులకు ఆశించిన ప్రయోజనాలు దక్కడం లేదని నగరంపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఓసీ-3 బొగ్గు గని కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, తమ గ్రామానికి తగిన గుర్తింపు, అభివృద్ధి లభించడం లేదని వాపోతున్నారు. తమ ప్రాంతంలోని భూములను సేకరించి బొగ్గు తవ్వకాలు చేపడుతున్నప్పటికీ, ఓసీ-3 రికార్డుల్లో బస్వరాజుపల్లి పేరు ఉండటంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఒకప్పుడు నగరంపల్లి పరిసర ప్రాంతాల్లోని సారవంతమైన నల్లరేగడి భూముల్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు చేస్తూ రైతులు కుటుంబాలను పోషించుకునేవారు. తరతరాలుగా జీవనాధారంగా ఉన్న భూములను సింగరేణి కోసం కోల్పోయినప్పటికీ, ప్రస్తుతం తమకు ఆశించిన స్థాయిలో ఉపాధి, అభివృద్ధి అందడం లేదని రైతులు చెబుతున్నారు. భూములు సేకరించే సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి, నగరంపల్లి గ్రామానికి తగిన గుర్తింపు కల్పించాలని కోరుతున్నారు. బొగ్గు తవ్వకాల ద్వారా సంస్థకు ప్రయోజనం చేకూరుతున్నప్పుడు, భూములు కోల్పోయిన రైతులకు, ప్రభావిత గ్రామాలకు కూడా సముచిత ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నర్సంపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నిహారిక

**విధి నిర్వహణలో బదిలీ తప్పనిసరి: నర్సంపేట సీఐ శ్రీనివాస్...**

**ఎస్సై గూడ అరుణ్ కు ఘన వీడ్కోలు..**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణ ఎస్ఐగా నిహారిక గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గతంలో విధులు నిర్వర్తించిన ఎస్సై గూడ అరుణ్ కు సిఐ శ్రీనివాస్





ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో బదిలీ తప్పనిసరి అని తెలిపారు. విధుల్లో భాగంగా ప్రతి ఉద్యోగి శాంతిభద్రతల పరిరక్షణ కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజన్ బాబు, , నూతన ఎస్సై నిహారిక, ఏఎస్సై ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ ఖాజం అలీ, కత్తి రవి, సునీల్, సారంగపాణి, అచ్యుత్, కిరణ్, స్వామి,, రాఘవులు, మోహన్ మానస, శ్రీలత, రవళి, శృతి, అరుణ, ప్రసన్న, యాకమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం సాయి మందిరంలో ప్రత్యేక పూజ అన్నదానం.



**కోదాడ, నేటిధాత్రి:** నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్డులోని సాయి మందిరంలో ముంద్రా బాబురావు, సరోజ దంపతుల కుమార్తె గీతిక కృష్ణా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మందిరానికి విచ్చేసిన భక్తులకు, స్థానికులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అన్నదానం మహాదానమనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సాయిబాబా ఆశీస్సులతో గీతిక కృష్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, మండల పార్టీ అధ్యక్షుడు అల్లకాని శరభేశ్వరరావు, రంగారావు, ముంద్రా రామారావు, ఆదినారాయణ, కుటుంబ సభ్యులు లాధిక, ఫణి, వెంకటేశ్వరరావు, శివకృష్ణ భక్తులు,పాల్గొన్నారు.

# నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన ఆదివాసీ పోరాట యోధుడు - కొమురం భీం

**మొగుళ్లపల్లి బస్టాండ్, పంచాయతీ ఆవరణలో 124వ జయంతి వేడుకలు ఘనంగా - ఘన నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్, ఆర్టీఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్.**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, విప్లవ వీరుడు కొమురం భీం 124వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లి కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత, మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ... "నిజాం సర్కార్ ని ఎదిరించిన సింహం స్వప్నం కొమురం భీం. స్వయం పాలన కోసం, ఆదివాసీల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన మహనీయుడు. హైదరాబాద్ విముక్తి కోసం అసఫ్ జాహి రాజ వంశానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. కొమురం భీం 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా సంకేపల్లి గ్రామంలో గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్ను - సోంబారు దంపతులకు జన్మించాడు. 15 ఏళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించడంతో కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్ కు వలస వెళ్లింది. అక్కడి నుండే అడవిని జీవనోపాధిగా చేసుకొని, నిజాం సర్కారును గడగడలాడించాడు. గొరిల్లా శైలిలో పోరాడి ఆదివాసీలకు అండగా నిలిచాడు" అని అన్నారు. ఆర్టీఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ... "ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మకమైనవి. నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీం జల్-జంగిల్-జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్ లు తిరుగుబాటు చేసినట్లే, కొమురం భీం కూడా తెలంగాణ గడ్డపై ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాడాడు. ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి 72 ఏళ్లు పూర్తి కావస్తున్నా నేటికీ ఆయన స్ఫూర్తి సజీవంగా ఉంది. స్వయం పాలన కోసం తెలంగాణ ప్రజలు, ఆదివాసీ సమాజాలు నేటికీ ఉద్యమిస్తున్నాయి. అందుకే ప్రభుత్వం ప్రతి జిల్లాలో కొమురం భీం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, రాజు, మొండయ్య, రాజయ్య, ఎల్లయ్య, ఆంధ్రయ్య, యువజన సంఘాల నాయకులు, ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు.

**"ట్యాంక్‌బండ్‌పై, ప్రతి జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి".**

**"ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది".**

**"పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి"**

**అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు.**

**అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విజ్ఞప్తి.**

**మెపా జిల్లా అధ్యక్షుడు.**

**ములుగు, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన బంధువు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి డి. రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముదిరాజ్ సంఘం పెద్దలతో కలిసి పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



**ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది: ఆడిషన్ కలెక్టర్ సంపత్ రావు:** ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్ర, జీవన విధానం, సమాజానికి ఆయన చేసిన సేవలను వివరించారు. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయడం, వారి సేవలను స్మరించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.



**పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం: అచ్చునూరి కిషన్ ముదిరాజ్:** అనంతరం మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జయంతి వేడుకల కోసం అవిరామంగా కృషి చేసిన ముదిరాజ్ సంఘం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**ట్యాంక్‌బండ్‌పై, ప్రతి జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి:** పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రకు సముచిత గుర్తింపు కల్పించేందుకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ముదిరాజ్ లను బిసి--డి నుంచి బిసి--ఏ కు చేర్చాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి ప్రజలకు, ముఖ్యంగా భావితరాలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.

**పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చాలి:** పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ మహనీయుల చరిత్ర, వారి సేవలు, సామాజిక కృషిని విద్యార్థులకు పరిచయం చేయాలని కోరారు. తద్వారా భవిష్యత్తు తరాలకు మహనీయుల గొప్పతనం తెలిసి, వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ముదిరాజ్ సంఘం పెద్దలు తాడ్వాయి పిఏసిఎస్ చైర్మన్ బొల్లు దేవేందర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, లక్నవరం సరస్సు మాజీ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న ముదిరాజ్, ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శానవేని అశోక్ ముదిరాజ్, సర్పంచ్, రిటైర్డ్ ఆర్మీ వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, మెపా జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, జిల్లా ఫిషర్ మేన్ చైర్మన్ కంబాల రవి ముదిరాజ్, మారబోయిన రవీందర్ ముదిరాజ్, ల్యాగల రాజు ముదిరాజ్, శానవేని సురేష్ ముదిరాజ్, మేకల రమేష్ ముదిరాజ్, తవిటి దిలీప్ ముదిరాజ్, కంకణాల గణేష్ ముదిరాజ్, దండు అశోక్ ముదిరాజ్, పెద్ది నరసింహ ముదిరాజ్, సంఘం నాయకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌డీఓ కార్యాలయంలో ఏసీబీ సోదాలు..

**వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ సాంబయ్య..**

**రూ.39.14 లక్షలు కాంట్రాక్టర్ల నుంచి బదిలీ!**

**కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల దందా..!**

**బిల్లుల చెల్లింపులకు పర్సంటేజీలు..**

**ఫోన్లలో బయటపడ్డ బాగోతం..**

**ఇద్దరు అధికారుల అరెస్ట్..**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూగర్భ జలాలను పెంపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను అభివృద్ధి చేయాల్సిన వాటర్‌షెడ్ ప్రాజెక్టులో అవినీతి బాగోతం వెలుగుచూసింది. ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టాల్సిన పనుల్లో పర్సంటేజీల పేరుతో వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వ్యవహారం ఏసీబీ తనిఖీలతో బట్టబయలైంది. కాంట్రాక్టర్ల నుంచి ఏకంగా రూ.39.14 లక్షలు వివిధ ఖాతాలకు బదిలీ అయినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు. బిల్లుల చెల్లింపుల సమయంలో డబ్బులు బదిలీ చేయాలంటూ సందేశాలు పంపినట్లు ఆధారాలు సేకరించామని తెలిపారు.

ఈ వ్యవహారంలో వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి సతీష్‌రెడ్డి, టెక్నికల్ అధికారి రాజును అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) కార్యాలయంలో రికార్డుల పరిశీలనతో పాటు సంబంధిత ఫోన్లలోని సమాచారాన్ని తనిఖీ చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.



**పర్సంటేజీల పేరుతో వేధింపులు..** ప్రభుత్వ అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అధికారులు.. అదే బిల్లుల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. పనులు పూర్తి చేసినా బిల్లుల చెల్లింపుల విషయంలో పర్సంటేజీల కోసం ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చినప్పటికీ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదనే ఆరోపణలు కూడా తెరపైకి వచ్చాయి. రేగొండ మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. డీఆర్‌డీఓ కార్యాలయంలో తనిఖీలు చేపట్టి, సంబంధిత రికార్డులు, ఫోన్ సమాచారాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో నగదు బదిలీలకు సంబంధించిన వివరాలు సేకరించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

**ఫోన్ సందేశాలే కీలక ఆధారాలు..** కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల సమయంలో నగదు బదిలీ చేయాలంటూ ప్రాజెక్టు అధికారి సతీష్‌రెడ్డి, టెక్నికల్ అధికారి రాజు సందేశాలు పంపినట్లు దర్యాప్తులో గుర్తించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఆ సందేశాల్లో పేర్కొన్న ఖాతాలకు కాంట్రాక్టర్ల నుంచి సుమారు రూ.39,14,000 బదిలీ అయినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, రికార్డులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పనుల బిల్లుల చెల్లింపుల వ్యవహారంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు బదిలీ జరిగినట్లు వెల్లడికావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

**మూడు మండలాల్లో వాటర్‌షెడ్ పనులు..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా రేగొండ, మల్హర్‌రావు, పలిమెల మండలాలను వాటర్‌షెడ్ ప్రాజెక్టు అమలుకు ఎంపిక చేశారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలను పెంపొందించడం కోసం గుంతలు తవ్వడం, ఊటగుంటలు నిర్మించడం వంటి పనులు చేపడుతున్నారు. రేగొండ మండలంలోని భాగిర్తిపేట, గూడెపల్లి, మడతపల్లి, నారాయణపూర్, దుంపిల్లపల్లి, పొనగండ్ల గ్రామాల్లో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ పనులను నలుగురు కాంట్రాక్టర్లు చేపడుతున్న నేపథ్యంలో బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీల వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది.

**లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి..**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయడానికి లేదా బిల్లులు మంజూరు చేయడానికి ఎవరైనా అధికారులు, ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే సహించేది లేదని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. బాధితులు భయపడకుండా ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతికి పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా వాటర్‌షెడ్ ప్రాజెక్టులో వెలుగుచూసిన ఈ వ్యవహారం ప్రభుత్వ అభివృద్ధి పనుల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజాధనంతో చేపట్టే పనుల్లో అవినీతి అధికారులు మామూళ్ల కోసం పీడించడం మరోసారి బట్టబయలైంది. వరుస ఘటనలతో అవినీతి అధికారుల్లో వణుకు మొదలైంది. కొద్ది నెలల క్రితం కోర్టు సిబ్బంది, కలెక్టరేట్ లోని మైనింగ్ అధికారి అవినీతి బాగోతాలపై ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా ప్రాజెక్టు అధికారి ఆఫీసులో ఇద్దరు అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు అరెస్టు చేయడం జిల్లాలో చర్చనీయాంశమైంది.

# రూ. 39 లక్షల లంచం కేసు: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇద్దరు ప్రభుత్వ అధికారులను అరెస్ట్ చేసిన ఏసీబీ!

**హైదరాబాద్, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారులు భారీ లంచం కేసును ఛేదించారు.

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (PMKSY 2.0) భాగీరథీపేట ప్రాజెక్టుకు చెందిన





ఇద్దరు ఉన్నతాధికారులను అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (AO-1) శ్రీ సతీష్ రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ (AO-2) శ్రీ రాజు ఉన్నారు. కేసు వివరాలు: ఏసీబీ వరంగల్ రేంజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. PMKSY 2.0 పథకం కింద భాగీరథీపేట ప్రాజెక్టులో కాంట్రాక్టర్ పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి, అలాగే తదుపరి పనులను కేటాయించడానికి ఈ ఇద్దరు అధికారులు లంచం డిమాండ్ చేశారు. మొత్తం బిల్లు మొత్తంలో 10% నుండి 25% వరకు లంచం ఇవ్వాలని, లేనిపక్షంలో బిల్లులు నిలిపివేస్తామని కాంట్రాక్టర్‌ను బెదిరించారు. దీనితో సదరు కాంట్రాక్టర్ నిందితులు సూచించిన వివిధ బ్యాంక్ ఖాతాలు మరియు UPI ఐడీల ద్వారా విడతలవారీగా మొత్తం రూ. 39,17,000/- బదిలీ చేశారు. అంతేకాకుండా, ఏడో బిల్లుకు సంబంధించిన కొలతలను నమోదు చేయడానికి మరియు పెండింగ్ బిల్లులను ప్రాసెస్ చేయడానికి ఏఓ-1 సతీష్ రెడ్డి అదనంగా మరో 25% లంచం డిమాండ్ చేశారు. బాధితుడు దీనిపై బ్యాంక్ స్టేట్‌మెంట్లు, వాట్సాప్ చాట్ ఆధారాలతో ఏసీబీని ఆశ్రయించారు. అధికారుల అరెస్ట్: బాధితుడి ఫిర్యాదు మరియు ప్రాథమిక విచారణలో నిరూపితమైన ఆధారాల బేసిస్‌గా.. అవినీతి నిరోధక చట్టం, 1988 (2018 సవరణ) కింద కేసు నమోదు చేశారు. వరంగల్ రేంజ్ ఏసీబీ బృందం నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసింది. వీరిని విచారణ నిమిత్తం వరంగల్‌లోని గౌరవనీయ స్పెషల్ కోర్టు (SPE & ACB Cases) ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. అవినీతిపై ఏసీబీ విజ్ఞప్తి: ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో లేదా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెనువెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు గానీ, వాట్సాప్ నంబర్ 9440446106 కు గానీ సంప్రదించాలని అధికారులు కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని ఏసీబీ పీఆర్వో స్పష్టం చేశారు.

# దశదినకర్మకు బియ్యం అందజేత



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండలం లింగగూడెం గ్రామపంచాయతీ చింతలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ జిమ్మిడి సాంబయ్య తల్లి గత వారం రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె దశదిన కర్మకు 25 కేజీల బియ్యాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అందజేశారు. పార్టీ వార్డు సభ్యుడిగా ఎన్నికై పార్టీ కోసం ఎంతో కృషి చేస్తున్న చిమ్మిడి సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరఫున భరోసా కల్పించామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోకాళ్ళ వీరస్వామి, గడ్డం వీరన్న అన్నారు. పార్టీ అనేది ఒక కుటుంబమని కుటుంబంలో ఒకరికి ఆపద వస్తే అండగా నిలిచే బాధ్యత పార్టీ ప్రతి కార్యకర్తపై ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగగూడెం ఉపసర్పంచ్ శోభన్ బాబు, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, ఈర్ప వెంకటయ్య, జిమ్మిడి సాంబయ్య, జనగం నరసింహారావు, రామటెంకి అనిల్, రామటెంకి కృష్ణ, ధనసరి భాస్కర్, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ అధికార్ల గుండెల్లో రైళ్లు

- ఇప్పటివరకు అవినీతి అధికార్లకు రక్షణగా నిలిచిన ఈ సెక్షన్
- విధానపరమైన నిర్ణయాలకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుందన్న కోర్టు
- అవినీతికి ఈ సెక్షన్ వర్తించదని స్పష్టం
- ఇదే సెక్షన్ మాటున ఇప్పటివరకు రాష్ట్రంలో పెండింగ్‌లో 519 కేసులు
- గతంలో 22 కేసుల మూసివేత
- 'సుప్రీం' తీర్పుతో వీటన్నింటికి మోక్షం కలిగే అవకాశం

## పీసీ యాక్ట్ సెక్షన్ 17ఎ పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

- ప్రభుత్వ అనుమతి లేకుండానే ఏసీబీ విచారించవచ్చు
- తీర్పు నేపథ్యంలో ముఖ్యకార్యదర్శి ఈ కేసులను సమీక్షించే అవకాశం
- రెవెన్యూ, హోం (పోలీసు), మున్సిపల్ శాఖల్లోనే సింహభాగం
- తక్షణం విచారణకు అనుమతించాలని సామాజిక సంస్థల డిమాండ్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




మొదటి పేజీ తరువాయి



### చట్టంలోని లొసుగులే కారణం

అవినీతి నిరోధక శాఖ లంచాలు తీసుకునే అధికారులను కష్టపడి పట్టుకున్నప్పటికీ, వారిని కోర్టుల్లో విచారించేందుకు (క్రిమినల్ ప్రాసిక్యూషన్) ప్రభుత్వ అనుమతి లభించకపోవడానికి లేదా తీవ్ర ఆలస్యం కావడానికి సచివాలయం లోని లూప్‌హోల్స్, చట్టపరమైన రక్షణ నిబంధనలను దుర్వినియోగం చేయడమే ప్రధాన కారణాలు. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ మరియు విశ్లేషకుల ప్రకారం, అవినీతి అధికారులు సులభంగా తప్పించుకోవడానికి దారితీస్తున్న ముఖ్యమైన కారణాలీవిధంగా వున్నాయి. ఏసీబీ ఒక అధికారిని లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నప్పు డు (ట్రాప్ కేస్), ఆ అధికారిపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే, సచివాలయానికి ఈ ఫైళ్లు వెళ్లినప్పుడు, అక్కడి ఉన్నతాధికారులు నిందితులపై క్రిమినల్ విచారణకు అనుమతించకుండా "క్రిమినల్ ప్రాసిక్యూషన్ అవసరం లేదు.. కేవలం శాఖాపరమైన చర్యలు తీసుకుంటే చాలు" అని మెమోలు లేదా జీవోలు జారీ చేస్తున్నారు. దీనివల్ల తీవ్రమైన అవినీతి కేసులు కూడా కేవలం చిన్నపాటి అంతర్గత విచారణలతో ముగిసిపోతున్నా యి. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులపై దర్యాప్తు చేసేందుకు ముందస్తు అనుమతి అవసరమనే నిబంధన ఉంది. నిజానికి ఇది నిజాయితీ గల అధికారుల పై తప్పుడు కేసులు పెట్టకుండా రక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించింది. కానీ, అవినీతి అధికారులు తాము చేసిన ప్రతి తప్పుకూ ఈ సెక్షన్‌ను అడ్డుపెట్టుకుని దర్యాప్తును నిలిపివేయాలని కోర్టులను లేదా ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తూ కాలయాపన చేస్తున్నారు (ఇటీవల అక్టోబర్ 16న సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ లంచం డిమాండ్ చేసే కేసులకు ఈ సెక్షన్ 17ఎ వర్తించదని, వీటికి ముందస్తు అనుమతి అక్కర్లేదని స్పష్టం చేయడం గమనార్హం). ఏసీబీ తన దర్యాప్తు ముగించి నివేదికను విజిలెన్స్‌విభాగానికి, అక్కడి నుండి ప్రభుత్వ ఆమోదానికి పంపుతుంది. ఈ సుదీర్ఘ ప్రక్రియలో నిందితులైన అధికారులు సచివాలయంలోని సెక్షన్ ఆఫీసర్లు లేదా ఉన్నతాధికారులపై రకరకాల ఒత్తిళ్లు/ప్రలోభాలు తీసుకువచ్చి ఫైళ్లను ముందుకు కదలకుండా అడ్డుకుంటారు. లీగల్ ఒపీనియన్ (న్యా య సలహా) పేరిట ఫైళ్లను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతారు. నిబంధనల ప్రకారం ఏసీబీ కేసు నమోదైన 6 నెలల్లోపు ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలి. కానీ తెలంగాణలో అనేక ఫై ళ్లు5 నుంచి 10 ఏళ్లకు పైగా సచివాలయంలోనే మగ్గుతున్నాయి. ఈ లోగా సదరు అవినీతి అధి కారి పదవీ విరమణ పొందడం లేదా కేసు తీవ్రత తగ్గిపోవడం జరుగుతోంది. దీనివల్ల అధికారుల్లో ఏసీబీ దాడులంటే భయం లేకుండా పోతోందని సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ లూప్‌హోల్స్ కారణంగానే గడిచిన కొన్నేళ్లలో కనీసం 22 కీలక అవినీతి కేసులు కోర్టుల్లో ప్రాసిక్యూషన్ అనుమతి లేక అధికారికంగా క్లోజ్ (మూసివేత) అయ్యాయి.



### సుప్రీంకోర్టు తీర్పుతో విచారణలో కీలక మార్పులు

రాజస్థాన్ కానిస్టేబుల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా చారిత్రాత్మక తీర్పు తెలంగాణ అవినీతి నిరోధక శాఖకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ తీర్పు వల్ల భవిష్యత్తులో తెలంగాణ ఏసీబీ కేసుల దర్యాప్తు, విచారణా సరళిలో కీలకమైన మార్పులు రాబోతున్నాయి. ఇప్పటివరకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎను అడ్డుపెట్టుకుని.. లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారులు కూడా "ప్రభుత్వ ముందస్తు అనుమతి లేదు" అనే కారణంతో దర్యాప్తును అడ్డుకునేవారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో లంచం డిమాండ్ చేయడం, అవినీతికి పాల్పడటం వంటివి అధికారిక వి ధుల్లోకి రావని స్పష్టమైంది. దీనివల్ల ఏసీబీ అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం ఆగకుండా నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, దర్యాప్తును వేగంగా పూర్తి చేయవచ్చు. గతంలో ఏసీబీ దాడులు చేసిన తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేయడానికి సచివాలయం లోని వివిధ ప్రభుత్వ శాఖల అనుమతి కోసం నెలల తరబడి, కొన్నిసార్లు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ఈ లోగా నిందితులు రాయబారాలు నడిపి కేసులను నీరుగార్చేవారు. ఇకపై లంచం మరియు అక్రమాస్తుల కే సుల్లో ఈ బ్యూరోక్రాటిక్ ఆలస్యానికి ఆస్కారం ఉండదు. ప్రభుత్వ అనుమతి లభించకపోవడం వల్ల గడిచిన రెండేళ్లలోనే తెలంగాణలో సుమారు 22 ఏసీబీ కేసులు కోర్టుల్లో క్లోజ్ (మూసివేత) అయ్యాయి. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ ప్రకారం.. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, సాంకేతిక కారణాలతో వెనక్కి పంపిన లేదా క్లోజ్ చేసిన పాత కేసులన్నింటినీ ఏసీబీ తిరిగి పునరుద్ధరించే అవకాశం ఉంది. సాధారణంగా ఏసీబీ కేసుల్లో కోర్టు విచారణ ఆలస్యం కావడం వల్ల సాక్షులు వెనక్కి తగ్గడం లేదా నిందితులు రిటైర్ అయిపోవడం జరుగుతుంది. దీనివల్ల శిక్షలు పడే శా తం తక్కువగా ఉంటోంది. అయితే, తాజా తీర్పుతో చార్జ్‌షీట్లు త్వరగా దాఖలై, కోర్టుల్లో విచారణ వేగంగా ముగుస్తుంది. ఫలితంగా అవినీతి అధికారులకు శిక్షలు పడే అవకాశం చాలా వరకు పెరుగుతుంది.

### పెండింగ్‌లో వున్న అవినీతి ఫైళ్లు

తెలంగాణలో అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ మరియు క్రిమినల్ ప్రాసిక్యూషన్ అను మతుల కింద ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు, సచివాలయంలో మొత్తం 519 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన అధికారిక వివరాల ప్రకారం ఈ గణాంకాలు స్పష్టమవుతున్నాయి. గత ఐదేళ్లలో ఏసీబీ నమోదు చేసిన 621అవినీతి కేసులలో, ఏసీబీ అధికారులు అత్యంత వేగంగా 519 కేసులకు సంబంధించిన తుది దర్యాప్తు నివేదికలను పూర్తి చేశారు. దర్యాప్తు పూర్తయిన ఈ 519 ఫైళ్లను నిందితులపై కోర్టుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు అవసరమైన 'ప్రాసిక్యూషన్ అనుమతి' కోసం సచివాలయానికి పంపారు. ఈ 519 ఫైళ్లు ప్రభుత్వ వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల వద్దే నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల ఏసీబీ కోర్టుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేయలేకపోతోంది. విచిత్రమేమంటే ఈ 519 ఏసీబీ ఫైళ్లలో అత్యధికంగా రెవెన్యూ మరియు భూ రికార్డుల శాఖకు సంబంధించిన ఫైళ్లే ఉన్నాయి. ఏసీబీ మరియు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ నివేదికల ప్రకారం, ధరణి పోర్టల్ సమస్యలు, భూముల మ్యుటేషన్, విరాసత్ (వారసత్వ మార్పిడి), మరియు ల్యాండ్ క్లియరెన్స్ సర్టిఫికేట్ల జారీ వంటి పనుల కోసం తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, మరియు విలేజ్ రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడిన కేసుల ఫైళ్లు ఈ శాఖలోనే అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయి. స్టేషన్ బెయిల్‌లు ఇవ్వడానికి, కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి లేదా నిందితుల పేర్లను తొలగించడానికి, చార్జ్‌షీట్లను అనుకూలంగా మార్చడానికి లంచాలు డిమాండ్ చేస్తూ ఏసీబీకి చిక్కిన పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు, మరియు ఏఎస్ఐల ప్రాసిక్యూషన్ ఫైళ్లు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. భవన నిర్మాణ అనుమతులు, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుండా ఉండటం, మరియు మున్సిపల్ కాంట్రాక్టర్ల బిల్లుల క్లియరె న్స్ కోసం లంచాలు తీసుకుంటూ పట్టుబడిన మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు , మరియు ఇంజనీర్ల ఫైళ్లు ఈ విభాగంలో ఎక్కువగా నిలిచిపోయాయి. వీటితో పాటు పంచా యతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖ, మరియు గిరిజన/వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలకు సంబంధించిన ఫైళ్లు కూడా సచివాలయంలోని వివిధ సెక్షన్లలో అనుమతుల కోసం వేచి చూస్తున్నాయి. ఈ జాప్యం వల్లే గత రెండేళ్లలో కనీసం 22 క్లియర్ ట్రాప్ కేసులు ప్రాసిక్యూషన్ అనుమతి నిరాకరణకు గురై కోర్టుల్లో మూతపడ్డాయి. అయితే, అక్టోబర్ 16, 2026న సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు ప్రకారం లంచం కేసుల్లో ఈ ముందస్తు అనుమతి (సెక్షన్ 17ఎ) అవసరం లేదని తేలడంతో, సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న ఈ 519 ఫైళ్లను తక్షణమే సమీక్షించి, వాటిని తిరిగి ఏసీబీకి అప్పగించాలని సామాజిక సంస్థలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

### ఫైళ్ళ క్లియరెన్స్ కు సమయ పరిమితి

అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్) ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగులపై క్రిమినల్ విచారణ లేదా ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చే ప్రక్రియలో తీవ్ర జాప్యాన్ని నివారించడానికి చట్టంలో కచ్చితమైన సమయ పరిమితులు విధించబడ్డాయి. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల తాజా మార్గదర్శకాల ప్రకారం ఏసీబీ దర్యాప్తు ముగించి, నిందితుడైన అధికారిపై చార్జ్‌షీట్ దాఖలు చేయడానికి ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఫైలు పంపిన రోజు నుండి కచ్చితంగా 3 నెలల (90 రోజులు) లోపు సంబంధిత ప్రభుత్వ శాఖ లేదా ఉన్నతాధికారి తననిర్ణయాన్ని ప్రకటించాలి. ఏదైనా కేసులో చట్టపరమైన చిక్కులు ఉండి, అదనపు న్యాయ సలహాతీసుకోవాల్సిన అవసరం వస్తే, గడువును మరో 1 నెల (30 రోజులు) పొడిగించవచ్చు. అంటే ఏ పరిస్థితిలోనైనా మొత్తం 4 నెలల లోపు ఫైలుపై తుది నిర్ణయం తీసుకోవాలి. గతంలో వినీత్ నారాయణ్ మరియు సుబ్రమణియన్ స్వామి కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, నిర్దేశిత కాలపరిమితి దాటిన తర్వాత కూడా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోతే, ఆ కేసులో "అనుమతి లభించినట్లే" భావించి ఏసీబీ కోర్టులో నేరుగా చార్జ్‌షీట్ దాఖలు చేసేలా చట్టపరమైన వెసులుబాటు కల్పించబడింది. ఈ నిబంధనలు కాగితాలపై బలంగా ఉన్నప్పటికీ, తెలంగాణ సచివాలయంలో అనేక ఫైళ్లు 3, 4 నెలలు కాదు.. ఏకంగా 3 నుంచి 5 సంవత్సరాల పాటు పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయి. "పరిశీలనలో ఉంది" లేదా "అదనపు సమాచారం కావాలి" అనే సాకులతో ఫైళ్లను వెనక్కి ముందుకూ తిప్పుతూ కాలయాపన చేస్తుండటం వల్ల ఈ కాలపరిమితి నిబంధనలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదు.




### ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సిఫారసులు

ఈ జాప్యంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) సచివాలయంలో అవినీతి ఫైళ్ల జాప్యాన్ని అరికట్టేందుకు, సుప్రీంకోర్టు తాజా తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) కీలకమైన ప్రతిపాదనలు సమర్పించింది. ప్రభుత్వ అనుమతి ల భించకపోవడం వల్ల గడిచిన రెండేళ్లలో ఏసీబీ ప్రత్యేక కోర్టుల ద్వారా క్లోజ్ (మూసివేత) అయిన 22 కీలక అవినీతి కేసులను తక్షణమే పునరుద్ధరించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం లంచం కేసులకు ముందస్తు అనుమతి అవసరం లేదు కాబట్టి, ఆ నిందితులపై మళ్లీ విచారణ జరపాలి. సచివాలయంలోని వివిధ ప్రభుత్వ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు "క్రిమినల్ ప్రాసిక్యూషన్ అవస రం లేదు.. కేవలం శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు చాలు" అని జారీ చేసిన అన్ని వివాదాస్పద మెమోలను/జీవోలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. లంచం తీసుకుంటూ దొరికిన ప్రతి అధికారిని క్రిమినల్ నిందితుడిగానే పరిగణించి కోర్టు విచారణకు పంపాలి. సచివాలయంలోని వివిధ సెక్షన్లలో ఏళ్ల తరబడి మగ్గుతున్న 519 ఏసీబీ దర్యాప్తు ఫైళ్లను చీఫ్ సెక్రటరీ స్వయంగా సమీక్షించాలి. చట్టం నిర్దేశించిన 3 నెలల కాలపరిమితి దాటిన ఫైళ్లన్నింటికీ 'డీమ్డ్ శాంక్షన్' (అనుమతి లభించినట్లుగా) ప్రకటించి, ఏసీబీ కోర్టుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసేలా ఆదేశాలు ఇవ్వా లి. ఏసీబీ పంపే ప్రతి అవినీతి ఫైలు సచివాలయంలో ఏ అధికారికీ వద్ద, ఎన్ని రోజులుగా పెం డింగ్‌లో ఉందో పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక ఆన్‌లైన్ డ్యాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల కాలయాపన చేసే అధికారుల బాధ్యతను సులభంగా నిర్ధారించవచ్చు. రాజస్థాన్ కానిస్టేబుల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లీగల్ సెల్ ద్వారా అధ్యయనం చేసి, "లంచం మరియు అక్రమాస్తుల కేసులకు సెక్షన్ 17ఎ కింద ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరం లేదు" అని స్పష్టం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక అధికారిక సర్క్యులర్‌ను అన్ని శాఖలకు తక్షణమే జారీ చేయాలని ఎఫ్‌జీజీ ప్రతిపాదించింది.



### ముఖ్య కార్యదర్శి స్పందన

సుప్రీంకోర్టు తాజా తీర్పు ద్వారా ఏసీబీ దాడుల్లో దొరికిపోయిన (ట్రాప్) కేసుల విషయంలో సెక్షన్ 17ఎ కింద ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి కాదని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, సచివాలయంలోని 519 పెండింగ్ ఫైళ్లు మరియు ప్రాసిక్యూషన్ అనుమతి లభించక ఇటీవల క్లోజ్ అయిన కేసులపై సీఎస్ నేతృత్వంలో న్యాయశాఖ ఉన్నతాధికారులతో ప్రాథమిక సమీక్ష జరగనుంది. లంచాలు తీసుకుంటూ పట్టుబడే అధికారులపై ఎలాంటి ప్రాసిక్యూషన్ అనుమతుల కో సం వేచి చూడకుండా, ఏసీబీ నేరుగా కోర్టుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసి విచారణను ముందుకు తీసుకెళ్లేలా మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా సీఎస్ భావిస్తున్నట్లు సచివాలయ వర్గాలు పేర్కొంటున్నాయి. సచివాలయంలోని వివిధ ప్రభుత్వ శాఖల (రెవెన్యూ, పోలీస్, మున్సిపల్) ప్రిన్సిపల్ సెక్రటరీల వద్ద కేవలం "ప్రభుత్వ అనుమతి" అనే సాంకేతిక కారణంతో ఆగిపోయిన ఫైళ్లను వెంటనే సమీక్షించి, వాటిని తిరిగి ఏసీబీకి అప్పగించే ప్రక్రియపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ చారిత్రాత్మక మార్పుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నుండి త్వరలోనే అన్ని శాఖలకు అధికారిక ఉత్తర్వులు లేదా సర్క్యులర్ వెలువడే అవకాశం ఉంది.



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999